# PITHAPUR RAJAH'S GOVERNMENT COLLEGE(A) KAKINADA

# BA SPECIAL TELUGU

# 3RD SEMESTER

# PAPER:5

# PRACHINA TELUGU SAHITYA CHARITRA

# ప్రాఙ్నన్నయ యుగం

1 వాఙ్మయం - సారస్వతం సాహిత్యం పదాల పరిధిని చర్చించి సాహిత్య వినిష్టలను పెర్కొనండి?

వాఙ్మయం - సారస్వతం - సాహిత్యం అనే మూడు పదాల అర్థ విస్తృతిని, శాస్త్ర కావ్య వాఙ్మయాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని సాహితీ విద్యార్థులు తెలుసుకోవడం ఆవశ్యకం.

'వాఙ్మయం- సారస్వతం - సాహిత్యం' అనే పదాలను స్థూలదృష్టితో సమానార్థకాలుగా ఉపయోగిస్తున్నారు. కాని సూక్ష్మదృష్టితో పరిశీలిస్తే అర్థ విస్తృతిలో కొంత భేదం కనిపిస్తుంది. వాఙ్మయాన్ని పాలతో పోలిస్తే, దాన్ని కాచగా వచ్చిన పెరుగు వంటిది సారస్వతం. దాన్ని మధించగా వచ్చిన వెన్న వంటిది సాహిత్యం. ఈ మూడు పదాల అర్థవిస్తృతిని ఈ దృష్టాంతంతో పోల్చి చెప్పడం ఔచిత్యంగా ఉంది.

1. వాఙ్మయం : 'వాఙ్మయం' మూడు పదాల్లో అర్థ విస్తృతి కలిగింది. 'వాక్' శబ్దానికి S 'మయట్' ప్రత్యయం చేస్తే 'వాఙ్మయం' అవుతుంది. వాగ్రూపమైన సమస్త శబ్దజాలాన్ని ఆ 'వాఙ్మయం' అనవచ్చు, సర్వవిధాలైన రచనలు, ఉపన్యాసాలు, లేఖలు, సంభాషణలు, పద్దులు మొదలైనవన్నీ వాఙ్మయం పరిధిలోకి వస్తాయి. అనువాదం.

2. సారస్వతం : 'సారస్వత పదం' వాఙ్మయమంత విస్తృతమైంది కాదు. “సరస్వత్యాః "ఇదమ్ సారస్వతమ్" సరస్వతీ దేవికి సంబంధించిన సమస్త విషయాలు 'సారస్వతం' కోవలోకి చేరతాయి. శాస్త్రగ్రంథాలు, పంచాంగాలు, వార్తాపత్రికలు,

శాసనాలు, నిఘంటువులు మొదలైన వాటినన్నింటినీ సారస్వతంలో చేర్చవచ్చు. కనుక సారస్వతమంటే కావ్య వాఙ్మయమనవచ్చు

3. సాహిత్యం : 'సాహిత్యం' అనేపదం సారస్వతం సారస్వతం కంటే కొంత పరిమితార్థం కలిగింది. స్వసహితం సాహిత్యం, లేదాం హిత్యు సహితం) సాహిత్యం' అనే నిర్వచనాలు హితంతో కూడింది సాహిత్యం అన్న విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి, రసప్రధానమైన, (అష్లయభరితమైన హితాన్ని బూధించి 30వ్యాలన్ను 'సాహిణ్యం' పరిధిలోకి వస్తాయి సాహిత్యానికి మరింత అనందం పరమ ప్రయోజనమైనా, ఉపదేశం అనుషంగికమైనా సాహిత్యానికిశ్రేయాన్ని ఆకాంక్షించే కావ్యం విశ్వజనీనమైంది. సార్వజనీనం, సార్వకాలికమైన కావ్యం కవి ఆత్మీయతను స్ఫురింపజేస్తుంది. ఈ మూడు పదాల్లో 'సాహిత్యం' అర్థవిస్తృతిలో పరిమితమైనా 'సాహిత్యం' విశిష్టమైంది.

* సాహిత్యంలో కావ్యరచన వల్ల కవికి కీర్తి, ధనం, లోకజ్ఞత, అమంగళ పరిహారం, హృదయాహ్లాదం, హితోపదేశం వంటి ప్రయోజనాలు లభిస్తాయి. అట్టి ప్రయోజనాలతో కావ్య సృష్టి చేసిన కవులకు ఉత్తమ సాహిత్య ప్రష్టలుగా ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది. ఉదాహరణకు వాల్మీకి రామాయణం గొప్ప ఇతిహాసంగా ప్రసిద్ధి పొందింది.

తన మనస్సుకు నచ్చిన రీతిలో, తన చేతికి దొరికిన ఏదో ఒక కావ్యాన్ని ఏదో దృష్టితో చదువుకునే వాడు సామాన్య పాఠకుడు. కాని కావ్యానందాన్ని అనుభవించుటలో అతనికి ఏ లోటు రాదు. కాని సాహిత్యాభిరుచితో పాటు సాహిత్యాన్ని ఒక పద్ధతిలో అధ్యయనం చేయు విద్యార్థి కావ్యాన్ని అధ్యయనం చేయు పద్ధతి వేరుగా ఉండాలి.

కేవలం ఆనందాన్ని పొందుటయే కాకుండా కవిత్వతత్వాన్ని కవితాశిల్పాన్ని, కవి ఆత్మీయతను గ్రహించే దృష్టితో కావ్యాన్ని చదువుట సాహిత్య విద్యార్థి యొక్క కర్తవ్యం. కాని కావ్యాన్ని సాహిత్యచరిత్ర కొరకు చదువుటకు ఒక పద్ధతిని తీసుకోవడం ఎంతో ముఖ్యం.

* వాఙ్మయాన్ని రాజశేఖరుడు రెండు రకాలుగా వర్గీకరించాడు. 1. శాస్త్ర వాఙ్మయం, 2. కావ్య వాఙ్మయం.

1. శాస్త్ర వాఙ్మయం: పండిత జనరంజకాలైన సంగీతం, నాట్యం, శిల్పి, చందోలంకార గ్రంథాలు, ఖగోళ, భౌతిక, వైద్యశాస్త్రం వంటి శాస్త్ర గ్రంథాలన్నీ శాస్త్ర వాఙ్మయం కోవలోకి చేరతాయి. ఈ శాస్త్ర వాఙ్మయ గ్రంథాలు శాస్త్ర పరిచయం లేని సాధారణ పాఠకులకు అవగాహన కావు.

2. కావ్య వాఙ్మయం: సాహితీ ప్రియులకు రసాహ్లాదాన్ని, విశ్వశ్రేయస్సును అందించే కావ్యాలన్నీ ఈ కోవలోకి చేరతాయి. రమణీయమైన శబ్దార్థాలతో ఆహ్లాదాన్ని కలిగించే రామాయణ, మహాభారత, భాగవతాలు, రసవత్తరమైన ప్రబంధాలు, జానపద వీరగాథలు మొదలైనవన్నీ ఈ కోవలోకి చేరతాయి.

వాఙ్మయాన్ని మహాసాగరంగా, సారస్వతాన్ని ఝురీవేగంతో ప్రవహించే నదిగా, సాహిత్యాన్ని పోల్చరు

......................

2 సాహిత్య చరిత్రలో యుగవిభజన వద్దతులను చర్చించి వాటిలో ఏది ప్రామాణికమైందో వివరించండి..

జ:ఆంధ్ర సాహిత్య చరిత్రకారులు కవులు రచించిన అనేక కావ్యాలను అధ్యయనం చేసి భిన్న కోణాల్లో పరిశీలించి యుగవిభజనలు చేశారు.

యుగం : నిర్ణీతమైన కాలపరిమితిలో విశిష్టమైన సామాజిక విలువలు, ధర్మాలతో వెలువడిన సాహిత్యం ప్రత్యేకమైన గుర్తింపు పొందుతుంది. ఆయా కాలాలను సాహిత్య యుగాలుగా గుర్తించారు. సాహిత్య చరిత్రను సమగ్రంగా అధ్యయనం చేసేందుకు యుగ విభజన అవసరమవుతుంది.

కొందరు సాహితీ చరిత్రకారులు కవుల కాలాన్ని బట్టి యుగవిభజన చేశారు. కొందరు కావ్య ప్రక్రియలను అనుసరించి యుగవిభజన చేశారు. మరికొందరు కవితా తత్త్వాన్ని బట్టి యుగవిభజన చేశారు. కొందరు కవితా పోషకులను బట్టి యుగవిభజన చేశారు. మరికొందరు కవుల ప్రాధాన్యాన్ని అనుసరించి కవుల పేరుతో యుగవిభజన చేశారు. ప్రతి యుగంలో యుగకర్త అయిన కవి ఆ యుగంలో ఏర్పడ్డ రూప పరిణామాలకు కారకుడు. వాటినన్నింటిని సాకల్యంగా చర్చించి వాటిలో విమర్శకులు ప్రామాణికంగా గుర్తించిన యుగవిభజనను పరిశీలిద్దాం.

ఆంధ్ర సాహిత్య చరిత్రను సామాన్య ప్రజాలోకానికి పరిచయం చేయడానికి విభిన్నమైన విభజనలు చేయబడ్డాయి. దీని కొరకు ఆంధ్రసాహిత్య కారులు అనేక గ్రంథాలను పరిశీలించి యుగ విభజన రీతులను వెల్లడి చేయడం జరిగింది. ఈ విభజన కొరకు గురజాడ వారి కవి జీవితములు, కందుకూరి వారి ఆంధ్రకవుల చరిత్ర, వంగూరి సుబ్బారావుగారి ఆంధ్ర వాఙ్మయ చరిత్ర, కె. వి. నారాయణరావుగారి ఆంధ్ర

వాఙ్మయ చరిత్ర సంగ్రహం, ఖండవల్లి లక్ష్మీరంజనంగారి ఆంధ్ర సాహిత్య సంగ్రహం, దివాకర్ల వారి ఆంధ్ర వాఙ్మయ చరిత్ర, పింగళి వారి ఆంధ్ర సాహిత్య చరిత్ర, ఆరుద్ర వారి సమగ్రాంధ్ర సాహిత్యం, జి. నాగయ్యగారి తెలుగు సాహిత్య సమీక్ష, ద్వా. నా. శాస్త్రి వారి తెలుగు సాహిత్య చరిత్ర ఉపయోగపడినవి. కేవలం గ్రంథాలను బట్టి కాకుండా కవులను బట్టి, కవి పోషకులను బట్టి యుగవిభజన చేయడం జరిగింది.

యుగము - అర్థము :

నిర్ణీతమైన కాల పరిమితిలో విశిష్టమైన, సామాజికమైన విలువలు, ధర్మములతో అందజేయబడిన సాహిత్యం ప్రత్యేకమైన గుర్తింపును పొందుతుంది. ఆయా కాలాలకు సాహిత్య యుగాలుగా గుర్తింపును ఇస్తారు

యుగ విభజన రకాలు :

1. కవుల కాలమును బట్టి యుగ విభజన

2. కావ్య ప్రక్రియను బట్టి యుగ విభజన

3. కవితా తత్వాన్ని బట్టి యుగ విభజన

4. కవితా పోషకులను బట్టి యుగ విభజన

5. యుగకర్తలు బట్టి యుగవిభజన

వీటిని సవివరంగా పరిశీలించినట్లయితే

1. కవుల కాలమును బట్టి యుగ విభజన:

తెలుగులో కావ్యాలు, గ్రంథాలు, కవిత్వము వంటి రచనలు చేసిన కవుల ఆధారంగా ఈ యుగ విభజన చేయడం జరిగింది. ఇది మళ్ళీ మూడు రకాలుగా విభజింపబడింది.

1. ప్రాచీన కవులు - క్రీ.శ.1100 - 1500 వరకు

2. మధ్యయుగ కవులు - క్రీ.శ. 1500 - 1650 వరకు

3. ఆధునిక కవులు - క్రీ.శ. 1650 నుండి 1950 వరకు.

ఈ రకమైన విభజనలో కవుల జీవిత విశేషాల గురించి, మరియు కొంత వరకు వారి కవితా విశేషాలను గూర్చి తెలియజేయుట జరిగింది. కాని కవి ఆత్మీయత గాని, కవితా స్వరూపానికి గాని ప్రాధాన్యత ఇవ్వలేదు. అందువల్ల ఇది ఆంధ్ర సాహిత్య చరిత్ర కాలేదు. కేవలం తెలుగు కవులు చరిత్ర మాత్రమే కాగలుగుతుంది.

2. కావ్య ప్రక్రియను బట్టి యుగ విభజన :

కవులు వ్రాసే కావ్యాలను బట్టి, కావ్య ప్రక్రియలను బట్టి ఈ యుగ విభజన చేయడం జరిగింది. వీటిలో కోరాడ రామకృష్ణయ్యగారు ఆరు రకాలుగా యుగవిభజన చేసారు. అవి:

1. ప్రాఙ్నన్నయ యుగం - ఇవి క్రీ.శ. 1000 వరకు

2. కవిత్రయ యుగం - క్రీ.శ. 1000 నుండి 1350 వరకు

3. సంధి యుగం లేదా శ్రీనాథయుగం- క్రీ.శ. 1350 - 1500 వరకు

4. ప్రబంధ యుగం - క్రీశ. 1500 నుండి 1700 వరకు

5. దక్షిణ దేశ వాఙ్మయ యుగం క్రీ.శ. 1700 నుండి 1800 వరకు

6. ఆధునిక యుగం క్రీ.శ. 1800 నుండి 1900 వరకు

3. కవితాతత్వాన్ని బట్టి యుగ విభజన:

కవులు అనుసరించిన కవితా తత్వాన్ని బట్టి కవిత్వవేది కె. వి. నారాయణగారు ఆంధ్ర సాహిత్య చరిత్రను ఐదు యుగాలుగా విభజించడం జరిగింది. అవి

1. ప్రాచీన కవిత్వం క్రీ.పూ. 28 నుండి క్రీ.శ. 1000 వరకు

2. పురాణ కవిత్వం క్రీ.శ. 1000 - 1380 వరకు

3. కావ్య ప్రబంధ యుగం - క్రీ.శ. 1380 1650 వరకు

4. అర్వాచీన కవిత్వం - క్రీ.శ. 1651 - 1875 వరకు

5. నవ్యకవిత్వం - క్రీ.శ. 1875 - నేటి వరకు

4. కవితా పోషకులను బట్టి యుగవిభజన :

కవిత్వాన్ని పోషించే పోషకులు ఉండటం వల్లనే కవులు రచనలు వెలుగు చూశాయన్నది కాదనలేని సత్యం, పోతన, వేమన వంటి ఏ ఒకరిద్దరో తప్ప మిగతా వారందరూ ఆయా కాలాల్లో కవి పోషకుల ద్వారా ఆదరింపబడిన వారే. వారిని బట్టి ఆరుద్ర గారు 14 యుగాలుగా

విభజించడం జరిగింది. అవి :

1. ఆదిమ చాళుక్య యుగం క్రీ.శ. 1200 వరకు

2. కాకతీయ యుగం క్రీ.శ. 1200 - 1300 వరకు

3. పద్మనాయక యుగం క్రీ.శ. 1300 - 1375 వరకు

4. రెడ్డి రాజుల యుగం క్రీ.శ. 1375 - 1450 వరకు

5. గజపతుల యుగం క్రీ.శ. 1450 1475 వరకు

6. తొలి రాయల యుగం క్రీ.శ. 1475 1500 వరకు

7. మలి రాయల యుగం క్రీ.శ. 1500- 1600 వరకు

8. నవాబుల యుగం క్రీ.శ. 1600 - 1675 వరకు

9. అరవీటి రాజుల యుగం క్రీ.శ. 16వ శతాబ్దపు 4వ పాదం.

10. నాయక రాజ యుగం క్రీ.శ. 1600-1670 వరకు

11. కడపటి రాజుల యుగం క్రీ.శ. 1670 1750 వరకు

12. కుంఫిణీ యుగం క్రీ.శ. 1750 - 1850 వరకు

13. జమీందారీ యుగం క్రీ.శ. 1850-1900 వరకు

14. ఆధునిక యుగం క్రీ.శ. 1900- నేటి వరకు

5. యుగ కర్తలను బట్టి యుగ విభజన :

ఇప్పటి వరకు చేయబడిన యుగ విభజన పద్ధతులలో ఏది కూడా సమగ్రము కాదు. ప్రతి విభజనలో అతి వ్యాప్తి లేదా అవ్యాప్తి చోటు చేసుకున్నాయి. ఇందువలన

ఆంధ్రసాహిత్య చరిత్ర యుగ విభజన సంపూర్ణంగా రాలేదు. లోకానికి మార్గదర్శకులైన మహాకవులను బట్టి యుగ విభజన చేయుట యుక్తమనే భావనలో పింగళివారు ఆంధ్ర సాహిత్య చరిత్రనుయుగకర్తల యుగములుగా విభజించారు. ఈ విభజన సరియైనదిగా గుర్తింపబడినదని చెప్పవచ్చును.

అవి :

1. ప్రాఙ్నన్నయ యుగం క్రీ.పూ. 200 నుండి క్రీ.శ. 1000 వరకు

2. నన్నయ యుగం క్రీ.శ. 1000 నుండి క్రీ.శ. 1100 వరకు

3. శివకవి యుగం క్రీ.శ. 1100 నుండి 1125 వరకు

4. తిక్కన యుగం క్రీ.శ. 1125 నుండి 1320 వరకు

5. ఎఱ్ఱన యుగం క్రీ.శ. 1320 నుండి 1400 వరకు

6. శ్రీనాథ యుగం క్రీ.శ. 1400 నుండి 1500 వరకు

7. శ్రీకృష్ణ దేవరాయల యుగం

లేదా ప్రబంధ యుగం క్రీ.శ. 1500 నుండి 1600 వరకు

8. దక్షిణాంధ్ర లేదా నాయకరాజ యుగం 1600 - 1775 వరకు

'9. క్షీణ యుగం 1775 - 1875 వరకు

10. ఆధునిక యుగం 1875 నుండి నేటి వరకు

తుదకు పింగళి లక్ష్మీకాంతంగారు చేసిన యుగ విభజన ఆదర్శప్రాయమై ఆంధ్ర సాహిత్య చరిత్రకారులకు ఉపయుక్తంగా ఉన్నది. ఈ యుగ విభజనలకు ఉత్తమమైనదని, అనుసరణీయమైనదని సాహితీ వేత్తలందరూ భావించడం జరిగింది.

..........................

# ఇతిహాస యుగం

3:నన్నయ మహాభారత రచనా విశేషాలను వివరించండి

( లేదా )

3:నన్నయ ఆంధ్ర మహాభారతం తెలుగులో తొలికావ్యం చర్చించండి.

జ :నన్నయ ఆంధ్ర మహాభారతం తెలుగులో తొలికావ్యం. నన్నయ సంస్కృత, దేశీ ఛందస్సులను మేళవించి తెలుగు సాహిత్యానికి సంస్కరాన్ని) సమకూర్చి తదనంతర కవులకు మార్గదర్శకుడయ్యాడు. నన్నయ తూర్పు చాళుక్య రాజు రాజరాజ నరేంద్రుని ఆస్థాన కవి. రాజరాజుకున్న అపారమైన ఆంధ్ర భాషాభిమానం, అచంచలమైన వైదిక సంప్రదాయాల విశ్వాసం, బ్రాహ్మణ మతాభిమానం ముప్పేటల పెనవేసుకున్న రాజరాజు నన్నయను ఆంధ్రమహా భారత రచనకు ప్రేరేపించాడు.

వ్యాసభారతాన్ని నన్నయ యథామాతృక స్వతంత్రానువాద పద్ధతిలో దాదాపు నాలుగువేల గద్యపద్యాల్లో ఆదిపర్వం, సభాపర్వం, అరణ్యపర్వంలో సగభాగం అనువదించాడు.

శాతవాహనులు ఆంధ్రులని చెప్పుకున్న. అప్పటి పరిస్థితులను అనుసరించి వారు ప్రాకృతాన్ని స్వీకరించారు. వారి పాలనలో తెలుగులో మౌఖిక రూపంలో జానపద సాహిత్యం జన సామాన్యంలో ప్రచారంలో ఉంది. క్రీ.శ.1వ శతాబ్ది నుండి ప్రాకృత, సంస్కృత శాసనాల్లో నామమాత్రంగా ఉన్న తెలుగు భాష చాళుక్యరాజుల ఆదరణలో రాజభాష స్థాయిని పొందింది. వారి ఆదరాభిమానాల వల్ల సంస్కృత ప్రాకృత భాషల సహాయంతో ఆంధ్రభాషగా మారి క్రీ.శ.11వ శతాబ్ది నాటికి నన్నయ భారతాంధ్రీకరణ

రూపంలో ప్రామాణిక కావ్యం భాషగా వర్ధిల్లింది. చాళుక్యులు ఆంధ్రభాషా పోషకులుగా ఖ్యాతి పొందారు. "రాజరాజ నరేంద్రుని ఎన్నిక / సత్యభారత సీవలయన్నిక / నన్నయ నారాయణ భట్టుల కలయిక / శబ్దార్థాల పోలిక"గా తెలుగులో తొలి కావ్యమైన నన్నయ ఆంధ్రమహా భారతం అవతరించిందని డా॥ సి. నారాయణరెడ్డి సముచితంగా వ్యాఖ్యానించారు.

నన్నయ కావ్యావతారికలో నన్నయ నారాయణభట్టుల కలయిక 'నరనారాయణుల వంటిదని చెప్పుకున్నాడు.

నన్నయకు ఆదికవి, వాగమ శాసనుడు అనే బిరుదులున్నాయి. మారన మార్కండేయ పురాణంలో నన్నయను "ఆంధ్రకవితా గరుడు" అన్నాడు. కొలని గణపతిదేవుడు "ఆంధ్రకావ్య పరిమను తీర్చిదిద్దినాడని" ప్రశంసించాడు. రామరాజ భూషణుడు వసుచరిత్రలో "మహియుస్ వాగమ శాసనుండు సృజియింపస్'- అని పేర్కొన్నాడు. నన్నయ తదనంతర కవుల ప్రశంసలను అనుసరించి నన్నయ ఆదికవిగా ప్రసిద్ధికెక్కాడ

నన్నయను ఆదికవిగా పేర్కొన్నందున నన్నయకు ముందు తెలుగులో అసలు కవిత్వ నిర్మాణ ప్రయత్నం జరగలేదని కాదు. క్రీ.శ 9వ శతాబ్ది మంచి లభించే శాసనాల్లో మధ్యాక్కర, తేటగీతి, ఆటవెలది తరువోజ వంటి పద్యాలున్నట్లు తెలుస్తుంది. అవేకాక తుమ్మెద పదాలు, ప్రభాత పదాలు, వెన్నెల పదాలు వంటివి జనసామాన్యంలో ప్రచారంలో ఉన్నాయి. ఇవన్నీ దేశికవిత్వ సంబంధాలే కాని ప్రౌఢసాహిత్యంగా పరిగణించేవి కావు. సంస్కృతాభిమానులైన పండితులు దేశకవిత్వాన్ని ఆదరించకపోవటం వల్ల వాటికి సరైన గుర్తింపు లేదు. క్రీ.శ.1000

ప్రాంతం నుంచి తెలుగు శాసనాల్లో చంపకమాల, ఉత్పలమాల వంటి సంస్కృత వృత్తాలు కనిపిస్తున్నాయి. నన్నయ మధ్యాక్కర, ఆటవెలది, తేటగీతి, సీసం వంటి దేశీయమైన ఛందస్సులను చంపకమాల వంటి సంస్కృత వృత్తాలతో కూర్చి తెలుగు భాషకు చక్కని రూపాన్ని దిద్దాడు. రసవత్తరమైన కథా కావ్య రచనకు మార్గదర్శకుడయ్యాడు. అందువల్ల నన్నయకు 'ఆదికవి' అనే బిరుదు సార్థకమైంది.

నన్నయకు ముందు కొందరు కవులున్నట్లు తెలుస్తుంది. వారిలో శ్రీపతి పండితుడు ప్రసిద్ధుడు. అయ్యనభట్టు, చేతనభట్టు అనే శాసన కవులుండేవారు. పద్మకవి, సర్వదేవుడు వంటివారు తెలుగులో జైన కావ్యాలు రాశారని కొందరు పండితుల అభిప్రాయం. కన్నడ కవియైన 'పంపడు' ఆంధ్రుడు అనే అభిప్రాయం ఉంది. మరి నన్నయను ఆదికవిగా ఎందుకు పేర్కొంటున్నారన్న విమర్శ కూడా లేకపోలేదు.

ఒక మహాకావ్యం రచించగల, గొప్పకవిత్వం రాయగల సాహిత్య మార్గానికీ, ఒక శైలి సంప్రదాయానికి శ్రీకారం చుట్టిన సామర్థ్యం నన్నయది అందుకే 'ఆదికవి' అయ్యాడు. తదనంతర కవులు ఆయనను అనుసరించటం వల్ల లభ్యమవుతున్న సాక్ష్యాధారాల వల్ల సాహితీ చరిత్రకారులు ఆయనను ఆదికవిగా నిర్ధారించారు.

..............................

4:నన్నెచోడుని కాలాన్ని నిర్ణయించి కుమార సంభవ కావ్య అవతారిక విశేషాలను వివరించండి.

జ:క్రీ.శ. 1910వ సంవత్సరము వరకు నన్నెచోడుడు అనే కవి ఉన్నట్లు తెలుగు సాహిత్యవేత్త లెవ్వరికీ తెలియదు. శ్రీ మానవల్లి రామకృష్ణకవి తంజావూరు ప్రాచ్య లిఖిత గ్రంథాలయములో తాటాకు ప్రతిని రెండు భాగాలుగా ప్రకటించడంతో

నన్నెచోడుని కుమారసంభవము వెలుగులోకి వచ్చింది. నన్నెచోడుడు క్రీ.శ. 940 ప్రాంతము వాడని కవిగారు తెల్పడంతో తెలుగు సాహిత్య లోకంలో పెద్ద సంచలనమే కలిగింది. నన్నెచోడుని గ్రంథాన్ని నిశితంగా పరిశోధించి, పెక్కుమంది పండితులు నన్నెచోడుని కాలాన్ని గురించి రకరకాల అభిప్రాయాలను వెల్లడించారు. కుమార సంభవము మహాకావ్యమైన దీనికి తంజావూరులో లభించిన ప్రతి తప్ప మరొక ప్రతి ఏదీ నేటికి లభించలేదు.

1. నన్నెచోడుని కాలము : నన్నెచోడుడు తెలుగు చోడ వంశపు రాజు కుమార సంభవమున కవిపేరు, కవి తల్లిదండ్రుల పేర్లు తప్ప మఱియే యితర ఆధారాలు లేవు.

అరి పరపాల మౌళిదళితాంఘ్రియుంగుండగువాడు, పాకవాఁ డిరువది యొక్క వేయిటి కధీశు ( వాఁజమచోడ బల్లికిస్ జిరతర కీర్తికగ్రమహిషీ తిలకంబున హైహయాన్వయాం బర శశిరేఖలయైన గుణభాసనిశ్రీపతికిం దనజుఁడస్,

అనే పద్యంలో నన్నెచోడుడు తన తండ్రిపేరు చోడబల్లి. తల్లి పేరు శ్రీపతి అని తెలిపాడు.

కవి తన గురువు పేరు జంగమల్లిఖార్జునుడని చెప్పాడు. చోడబల్లి, నన్నెచోడ, మల్లిఖార్జునులనే "పేరు ఆ కాలములో పెక్కుమందికి ఉండటము చేత 'నన్నెచోడుడెప్పటివాడో తేల్చి చెప్పటంకష్టంగాఉన్నది.నంది

కొడుంబాలూరు, బీచుపల్లి శాసనాలు : క్రీ.శ. 10వ శతాబ్దికి పూర్వపు కుడుంబాలూరు

శాసనంలో విక్రమకేసరి అనే చోళరాజు మల్లిఖార్జున మునికి ఒక మఠాన్ని కట్టించినట్లున్నది

క్రీ.శ. 902 నాటికి బీచుపల్లి శాసనంలో చోడబల్లి అనే చోళరాజు విశ్వనాథ దేవుడికి భూదాన - మిచ్చినట్లు వున్నది. వీటిని బట్టి మానవల్లి వారు నన్నెచోడుడు క్రీ.శ. 940 ప్రాంతముల వాడని అభిప్రాయపడ్డారు.

చోడబల్లి రాజు పాకనాటికి అధిపతి అని పేర్కొంటూ నన్నెచోడుడు చోడబల్లి ఒరయూరికి అధిపతి అని కూడ పేర్కొన్నాడు. చారిత్రకముగా ఒరయూరు పాకనాటిలోనిది కాకపోవడం వలన ఈ రెండు విషయాలు పొసగడం లేదు.

పెద్ద చెఱుకూరు శాసనము : జయంతి రామయ్యగారు ప్రకటించిన పెద్ద చెఱుకూరు

శాసనములో మల్లిదేవుడనే చోళరాజు కాకతి గణపతిదేవుడికి పుణ్యము కలుగుటకై విరిదంపూడి యను గ్రామమును, పెద్దచెఱుకూర నున్న భీమేశ్వరునకు దానమిచ్చినట్లున్నది. ఈ శాసనము క్రీ.శ.1125 ప్రాంతము నాటిదని భావింపబడినది. శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి, జయంతి రామయ్యగారలు నన్నెచోడుడు క్రీ.శ.1125 ప్రాంతము వాడని పెద్ద చెఱుకూరు శాసనాన్ని బట్టి నిర్ణయించారు.

తిక్కన యుద్ధ వర్ణనలకు, నన్నెచోడుని యుద్ధ వర్ణనలకు గల పోలికలను బట్టి నన్నెచోడుడు తిక్కనకు తరువాతివాడని శ్రీపాద లక్ష్మీపతి శాస్త్రి మొదలైనవారు తలచారు. పై వాదములతో నన్నెచోడుడు క్రీ.శ. 1125 ప్రాంతంవాడని, నన్నయ తిక్కనలకు నడిమి కాలంవాడనే వాదాన్ని ఎక్కువమంది పండితులు విశ్వసిస్తున్నారు.

..............................

. 1. తిక్కన మహాభారత రచనా విశేషాలను వివరించండి.

(లేదా)

కవిత్రయంలో ద్వితీయుడైనా అద్వితీయ కవితాశిల్పి పారంగతుడు తిక్కవ' చర్చించండి తిక్కన కవితా శిల్ప సౌందర్యాన్ని వివరించండి.

జ॥ కవిబ్రహ్మ, ఉభయకవిమిత్రుడైన తిక్కవ శ్రీమదాంధ్ర మహాభారతాన్ని ఆదికవి నన్నయ తరువాత విరాటపర్వం మొదలుకొని తుది వరకు గల 15 పర్వాలను మృదుమధుర తేటతెనుగు కవితాశైలితో రచించి, కవిత్రయంలో ద్వితీయుడైనా 'అద్వితీయుడని కీర్తి గాంచాడు. 13వ శతాబ్దానికి చెందిన తిక్కన. నాడు నెల్లూరు మండలాన్ని పరిపాలిస్తున్న మనుమసిద్ధి మహారాజుకు మంత్రి, ఆస్థానకవిగా ఉన్నాడు. శైవ కుటుంబంలో జన్మించిన తిక్కనార్యుని ఇంటిపేరు 'కొట్టురువు" అన్నమ. కొమ్మనామాత్యులీతని తల్లిదండ్రులు. తిక్కన జీవిత కాలం క్రీ.శ.1210 - 1300 అనీ, ఆయన సహస్ర చంద్ర ధర్మన పూర్ణాయుష్కుడనీ, మహాయోగి అని చరిత్రకారులు భావించారు.

తిక్కవ భారత రచన - కవితాశిల్పం: తిక్కన భారత కవితా వైభవాన్ని గూర్చి

ప్రబంధపరమేశ్వరుడైన, ఎఱ్ఱన తను కావించిన సృష్టి తక్కొరులంజేతంగాదు - తాపల్కిన పల్కులాగమములై పొల్పొందు...." అనీ, కవిసార్వభౌముడు శ్రీనాథుడు. భాషించు తిక్క యజ్వప్రకారంబు - రసాభ్యుచితబంధంబు నొక్కొక్క మాటు" అనీ కొనియాడటం విశేషం.. తిక్కన మొదటిగా నిర్వచనోత్తర రామాయణాన్ని (వచన రహితంగా) రచించి, తన ప్రభువుకు అంకితమిచ్చి మెప్పు పొందాడు. అనంతరం

తిక్కన అద్వైత తత్త్వ జ్ఞానియై, యజ్ఞంచేసి, శివకేశవా భేదాన్ని చాటుతూ హరిహరనాథస్వామి"కి అంకితముగా వ్యాస మహాభారతాన్ని నన్నయగారి ఆంధ్రీకరణ రీతితోనే కొనసాగి, ఆంధ్రభారతంలోని విరాట పర్వాదిగా 15 పర్వాలను తెలుగులో రచించి, 'కవిత్రయం'లో ద్వితీయునిగా, 'కవిబ్రహ్మ'గా, 'ఉభయకవిమిత్రుని'గా లోక ఖ్యాతి పొందాడు. నన్నయది 'కథనశైలి"కాగా, ఎఱ్ఱనది 'వర్ణనాత్మక శైలి"కాగా, తిక్కనార్యునిది ప్రధానంగా "నాటకీయ శైలి' వర్ణనానైపుణి రసపోషణ, మనస్తత్వావిష్కరణ, తేటతెనుగు కవిత. అల్పాక్షరంలో అనల్పార్థరచన - తిక్కన కవితాశిల్పం'లోని ముఖ్య విశేషాలు, తిక్కనార్యుని ఈ మధుర కావ్యసుగుణ కవితా లక్షణాలే పిదప ఎఱ్ఱన శ్రీనాథ, పెద్దనాది కవులందరికీ మార్గ దర్శకాలై, 'ఆంధ్రకవితా భారతి'కి సువర కవితా హారాలైనాయి. ఇంకా పద లాలిత్వం, అర్థ గౌరవం, రచనా చమత్కృతి, సజీవ పాత్రచిత్రణ, తిక్కన భారత కవిత్వంలోని ప్రతిపద్యంలోను నిత్య నూతనంగా ప్రకాశిస్తాయి.తిక్కన భారత రచన (15 పర్వాలు): తిక్కన రచించిన ఆంధ్ర భారత పర్వాలు.

15. అని విరాట, ఉద్యోగ, భీష్మ, ద్రోణ, కర్ణ, శల్య, సౌప్తిక, స్త్రీ, శాంతి, అనుశాసన్ని అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థాన, స్వర్గారోహణ పర్వాలు ఆదికవి నన్నయ్య. ఆది, సభా, అరణ్య పర్వంలోని సగభాగం, ఎఱ్ఱన మిగిలిన అరణ్య పర్వశేషభాగాన్ని రచించుట జరిగింది. ఈ మూడు సర్వాలతో మరియు తిక్కవ రచించిన 15 పర్వాలతో కలిసి 'కవిత్రయ 'ఆంధ్రమహాభారతం' మొత్తం 18 పర్వాలతో అలరారింది.

తిక్కన కూడా నన్నయవలెనే కావ్యకళా దృష్టితో ప్రతి పర్వాన్ని రసవత్ప్రబంధంగా ఆంధ్ర భారత రచన చేశాడు.

తిక్కన భారత కవితా లక్ష్యములు: తిక్కన "సంస్కృత మహాభారతాన్ని మహాకవిత్వ దీక్షానిధి'తో ఆంధ్రీకరిస్తూ తన కవితా గుణాలను, రచనా లక్ష్యాలను ఈ విధంగా సవివరంగా పేర్కొన్నాడు.

హృదయాహ్లాది చతుర్థమూర్ణిత కథోపేతంబు వానారపా భ్యుదయోల్లాసి విరాట పర్వమట, యుద్యోగాదులం గూడగా ...."

* కావున భారతామృతము కర్ణపుటంబుల వారగ్రోలి యాం ధ్రావళి మోదముం బొరయునట్లుగా......"

అలతియలతి తునియ కాహల సంధించిన .... విధముగా

ఇమ్మహాకావ్యంబు అర్థంబు సంగతంబుచే పెద...."

తిక్కనార్యుడు అంతకు పూర్వం రచించిన "నిర్వచనోత్తర రామాయణం"లో "అమలోదాత్తమనీష నేనుభయ కావ్య ప్రౌఢిఁ బాటించు శిల్పమునస్ పాఠగుడస్....." అవి ధీరంగా తన ఉభయకవితా రచనా ప్రౌఢత్వాన్ని పేర్కొన్నాడు.

తిక్కన కవిత్వం ప్రశంసా సువర్లోక్తులు: తిక్కన శిష్యులైన 'మార్కండేయ పురాణకర్త మారన 'తిక్కన'ను 'నవీన పరాశర సూను"డనీ, దశకుమార చరిత్ర కర్తయైన కేతన తన గురుదేవుని' సంపన్మహితు'డనీ, 'విద్యాకళాచణు'డనీ కీర్తిస్తూ అంజలించారు. ఇంకా అనంతర కాలంలోని 'వసుచరిత్రకారుడైన రామరాజభూషణుడు 'మహిమున్వాగనుశాసనుండు సృజియింపం, కుండలీంద్రుండు తన్మహనీయ స్థితి

మూలమై నిలువ....." అని తిక్కనార్యుని స్తుతించాడు. అంతేగాక కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు 'పరిమళించే తెలుగుతోటగా" తిక్కన కవితా మాధుర్యాన్ని కొనియాడారు. ఆ విధంగా "ద్వితీయ ఆంధ్ర మహాభారత కర్త తిక్కన" వేలాదిసంవత్సరాలుగా అఖిలాంధ్ర పండిత లోకంచే వేనోళ్ళు కొనియాడబడటం విశేషం. అంతేగాక మధుర సంస్కృత కవయిత్రి గంగాదేవి కూడా తిక్కనను "తిక్కయస్య కవేఃసూక్తి - కౌముదీవకళానిదే" అని ప్రశంసించటం గొప్ప విశేషం!!

పై విశేషాలనుబట్టి చూసినచో తిక్కన భారత కవితా రచన హృదయాహ్లాదకరంగా, వానారసాభ్యుదయోల్లానికారిగా, (రసాభ్యుతితో బంధంగా), ఆంధ్రావళి మోదం బొరయునట్లుగా అద్భుత కావ్య కళాకాంతులతో వేదవ్యాస భారత పరమార్థ బోధకమై, విశ్వశ్రేయోదాయకమై, అలరారుతున్నదని చెప్పవచ్చును. ఎంతో మహోజ్జ్వలముగా ఎంతో ఉదాత్తంగా, మహనీయంగా రచించాడు.

2) భారతకథకు నాయక శిరోమణియైన ధర్మరాజు పాత్రను ధర్మమూర్తిగా, నిత్య సత్యవ్రతనిష్ఠునిగా, ధీరోదాత్తునిగా, సద్గుణమూర్తిగా, సంయమన శాంతిశీలునిగా తిక్కన

చక్కగా తీర్చిదిద్దాడు. విరాటపర్వంలోని

"ఎవ్వాని వాకిట నిభమద పంకంబు రాజభూషణ రజోరాజినడగు; కేవలమర్త్యుడే ధర్మసుతుడు!" అని ద్రౌపది భీమునితో ధర్మజుని గూర్చి తెలిపే సీసపద్యం భావి మహాభారత సమ్రాట్టు అయ్యే 'ధర్మరాజు' కీర్తి వైభవాన్ని చాటే అనర్ఘ పద్యరత్నం!! ఇది తిక్కన భారతంలోనే ఆణిముత్యం వంటి పద్యం!

3) తిక్కన ద్రౌపదిని బేలగా కాక, పతివ్రతా శిరోమణిగా, ధర్మవేత్తగా, ప్రతీకార వాంఛా పరాయణిగా, ఆదర్శ భారత నారీమణిగా తీర్చిదిద్దాడు. ద్రౌపది (సైరంధ్రి) తన భర్తల పౌరుష, పరాక్రమాన్ని కీచకునితో పలుకుటలో

"దుర్వారోద్యమ బాహువిక్రమరసాస్తోక ప్రతాపస్ఫుర ద్గర్వాంధ! ప్రతివీరనిర్మధన విద్యాపారగుల్ మత్పతుల్...." పతివ్రతగా, ధీర, రౌద్రమూర్తిగా చిత్రించబడింది.

4) ఇట్లే తిక్కన కీచకుని ఆత్మ శ్లాఘనీయునిగా ఉద్ధతునిగా కాముకునిగా చిత్రించాడు. "కామీంస్వతాంపశ్యతి" అన్నట్లుగా కీచకుని మనస్తత్వ చేష్టలను సహజ సుందరంగా చిత్రించుట జరిగింది. "ధర్మబద్ధంకాని కామము వినాశనకరమనే" సందేశానికి ప్రతినిధిగా కీచకుని పాత్రను తిక్కన చక్కగా తీర్చిదిద్దాడు.

ఇంకా ఇందు కుంతీదేవి తెలుగువారి మాతృమూర్తిగా భాసిస్తుంది. ఇంకా తిక్కన భారతంలోని ధృతరాష్ట్ర, భీష్మ, ద్రోణ, దుర్యోదన, కర్ణ, సంజయ, అర్జున, విదురాదిపాత్రలన్నీ మనోజ్ఞంగా కళ్ళకు కట్టినట్లు తిక్కన సహజ సుందరంగా తీర్చిదిద్దాడు.

'ధర్మసూతి మెత్తనిపులి' అని పలకటం తిక్కనామాత్యుని పాత్రచిత్రణానైపుణికి జయకేతనం!. 'సుధేష్ణ' నిస్సహాయగా చిత్రించబడింది. సహజ సుందర పాత్రచిత్రణలో తిక్కన అందెవేసిన చేయి.

..................................

# <u>ప్రబంధయుగం</u>

1:ప్రబంధ కవితాపరిణామాన్ని ఆష్టదిగ్గజ కవులను తెల్పి, ప్రబంధయుగ విశ్వే లక్షణాలను వివరించుము.

(లేదా)

ఆంధ్రసాహిత్య చరిత్రలో ప్రబంధయుగం (శ్రీకృష్ణరాయల యుగం) స్వర్ణయుగము ఎట్లు చెప్పగలవు.

(లేదా)

ప్రబంధయుగ విశిష్టతను అది కృష్ణరాయలయుగంగా పేర్కొనబడటంలోని పార్థకత తెల్పుము.

జ ॥ ఆంధ్రదేశ చరిత్రలో వలెనే ఆంధ్ర సాహిత్య చరిత్రలో కూడా 16వ శతాబ్దము స్వర్ణయుగము. ఈ కాలమున మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లిన సాహితీ ప్రక్రియ. ప్రబంధమగుటచే ఈ యుగమును "ప్రబంధయుగమని" ఈ ప్రక్రియందున ప్రముఖ (విజయనగర చక్రవర్తియైన ఆంధ్రభోజుడు సాహితీ సమరాంగణ సార్వభౌముడై శ్రీకృష్ణదేవరాయలు స్ఫూర్తి ప్రోత్సాహములతో వర్ధిల్లి వికసించుటచే ఈ యుగముపు ఆముక్తమాల్యద ప్రబంధ కర్తయైన రాయల పేరున అనగా "శ్రీకృష్ణదేవరాయల యుగమః| సాహితీపేత్తలు అభివర్ణించారు. గొప్ప పరిపాలకుడగుటే కాక స్వయముగా కవియై "ఆముక్తమాల్యద" అను ప్రౌఢ ప్రబంధమును రచించుటయేగాక పెద్దన, ధూర్జటి తిమ్మవారి అష్టదిగ్గజ కవులను విశేష గౌరవముతో ఆదరించిన "ఆంధ్రభోజుడు" శ్రీకృష్ణదేవరాయలు

ఇతని భువన విజయ సభా భవనము లలితకళా సాహితీ సాంస్కృతిక నిలయము క్రీ.శ. ఆచార్య పింగళి లక్ష్మీకాంతంగారు పలికినట్లు కవిత్రయముతో అంకురించిన ప్రబండ బీజము సోముని కాలమున చిగురించి, శ్రీనాథుని కాలమున పుష్పించి రాయల కాలము ఫలించినది'. కనుకనే ప్రబంధాల అవతరణకు స్ఫూర్తియైనట్టి శ్రీకృష్ణదేవరాయల కాలమును 'ప్రబంధయుగమని" (క్రీ.శ. 1500-1600) కూడా సాహితీ విమర్శకులు పేర్కొనుట జరిగినది.

ప్రబంధ యుగం - స్వర్ణయుగం: ఆంగ్ల వాఙ్మయమున ఎలిజిబెత్ యుగమ వంటిది ఆంధ్ర వాఙ్మయము అనే 'ప్రబంధయుగము (లేక) శ్రీకృష్ణదేవరాయలయుగము నెలపై ఆంధ్ర వాఙ్మయ చరిత్రలో ఈ ప్రబంధయుగము ఒక విశిష్ట స్థానమును ఆక్రమించింది

బంధమనగా ప్రకృష్ణ బంధం కలదని భావం, ఇంతకు పూర్వము ఈ ప్రబంధ శబ్దమును ప్రాచీన తెలుగు కవులు ప్రయోగించుట తరిగను. తక్కవ విరాటోద్యోగ పర్వములను 'ప్రబంధమండలి' అని పేర్కొనగా ఎఱ్ఱాప్రెగడ "నృసింహావతారమును మహా ప్రబంధమనుట జరిగింది. అంతేగాక ఎఱ్ఱనకు "ప్రబంధ పరమేశ్వరుడు" అను బిరుదు కూడా ఉండుట విశేషము, శ్రీనాథుని కావ్యములన్నీ ప్రబంధ రచన శైలిలో కొనసాగినాయి. అయితే ఈ ప్రాచీన కవులందరూ ఈ ప్రబంధ శబ్దమును సామాన్యంగా కావ్య వాచకంగా ప్రయోగించారన వచ్చవ శతాబ్దము తీ ప్రక్రియ మన ప్రముఖ వ్యాభౌముడైన జయుగమును - యుగమని గా కవియై ఇరి తిమ్మవాది దేవరాయలు -నిలయము! చిన ప్రబంధ -ల కాలమున కాలమును

ప్రబంధ ప్రక్రియ విశిష్టత : ఆచార్య శ్రీపింగళిలక్ష్మీ కాంతంగారు పేర్కొన్నట్లు

పురాణాది మూల గ్రంథాలలోని మూలకథను నామ మాత్రముగా గైకొని, దానిని వర్ణనాలంకారములతో అలంకరించి, పాత్ర చిత్రణయందు, రసపోషణయందు దృష్టి నిలిపి ప్రౌఢమైన ఆలంకారిక శైలిలో రచించబడిన స్వతంత్ర కావ్యములు. 16వ శతాబ్దపు తొలిదశ నుండియే ప్రారంభమైనాయి. కనుక ఈ శతాబ్దానికి ప్రబంధయుగమని ప్రత్యేక పార్థక నామము ఏర్పడినదని చెప్పుట సమంజసము. మొత్తము మీద రాయల యుగమున వతరించి ఆ స్ఫూర్తితో తరువాత కాలములో వచ్చినట్టి మనుచరిత్ర, వసుచరిత్ర, రచనలన్నీ ఇట్టి ప్రత్యేక ప్రబంధ లక్షణాలు కల్గియుండుటచే అవి మహా ప్రబంధములుగా ప్రసిద్ధికెక్కి తత్కర్తలను ప్రబంధ కవులుగా ఈ యుగము "ప్రబంధ యుగముగా" కీర్తి గంచినట్లు చేసినాయి.

ప్రాచీనాంధ్ర సాహిత్యం - ప్రబంధ కవితా ధోరణి : ఈ ప్రబంధ లక్షణములు అన్నీ ప్రబంధములో లేకున్ననూ యుగ ధర్మమును బట్టి రచనా రీతిని బట్టి రాయల టుగమునందలి రచనలు ప్రబంధములుగా పేర్కొనబడుచున్నవి. ఈ లక్షణాలతో కూడిన బంధ ప్రక్రియ ఒక్కసారిగా ఆవిర్భవించినదికాదు. భారతాదుల యందే ప్రబంధ కాయలు కలవు. ఉదా : ఎ) విరాట పర్వమందలి ద్రౌపది కీచకుల సంభాషణము. కీచకుని రహ వర్ణన మున్నగునవి ప్రబంధ వృక్షమునకు బీజములు. బి) ఎఱ్ఱన హరివంశంలోని అనిరుద్ధుల కథయందు, అరణ్య పర్వమందలి సావిత్ర్యోపాఖ్యానమందు ప్రబంధోచిత పేర్కొనుట నలు ఉన్నాయి. వీటిని బట్టియే ఎఱ్ఱనకు "ప్రబంధ పరమేశ్వరుడు" అను బిరుదుకల్గినది. వసైక్యత, అష్టాదశ వర్ణనలతో బంధ చిత్ర కవిత్వాలకు నన్నెచోడుని "కుమార సంభవము" నాది వంటిది. డి) ఇంకనూ శ్రీనాథుని శృంగార నైషధము, ప్రబంధపు తొలి కాంతులకు వైనట్టిది. ఈ

విధముగా "భారతములో బీజప్రాయముగా, ఎఱ్ఱనలో అంకుర ప్రాయముగా సోమనాథునిలో చిగురించిన ప్రబంధలత, శ్రీకృష్ణరాయల కాలమునాటికి మూడు పూవులు ఆరు కాయలుగా వర్ధిల్లింది. కనుకనే ఈ యుగానికి "ప్రబంధయుగము" అన్న పేరు సార్థకమవుతున్నది.

ప్రబంధ లక్షణములు - అష్టదిగ్గజ కవులు ప్రబంధాలు : ఆంధ్ర వాఙ్మయములో స్వర్ణ వైభవముతో విరాజిల్లిన ఈ ప్రబంధమునకు ముఖ్యముగా పేర్కొనదగిన సామాన్య లక్షణములు.

1. ఏక నాయికాశ్రయత్వము

2. వస్త్వైక్యము,

3. అష్టాదశ వర్ణనలు

4. శృంగారము అంగిరసముగా పోషింపబడుట

5. ఆలంకారికమైన శైలి

6. భాషాంతరీకరణము కాకుండుట (స్వతంత్ర రచన )

మనుచరిత్రాది ప్రబంధాదులన్నింటిలో ఈ పై లక్షణాలన్నింట ఈ 16వ శతాబ్దములో ప్రముఖముగా పేర్కొనదగిన ప్రసిద్ధ ప్రబంధములు ఏమనగా

అష్టదిగ్గజ కవులు - కృతులు - సమీక్ష

అష్టదిగ్గజ కవుల ప్రబంధ రచనలు :

ఉదా:1. మనుచరిత్ర (అల్లసాని పెద్దన)

2. వసుచరిత్ర (రామరాజ భూషణుడు)

3. పారిజాతాపహరణము (నంది తిమ్మన)

4. శ్రీకాళహస్తిమాహాత్మ్యము (ధూర్జటి)

5. పాండురంగ మాహాత్మ్యము (తెనాలి రామకృష్ణుడు)

6. రామాభ్యుదయము (అయ్యలరాజు రామభద్రుడు)

7. రాజశేఖర చరిత్రము (మాదయ్యగారి మల్లన)

8. కళాపూర్ణోదయము (పింగళి సూరన)

9. ఆముక్తమాల్యద - (శ్రీకృష్ణదేవరాయ చక్రవర్తి)

ప్రబంధ ప్రక్రియ విశిష్ట లక్షణాలు:

ఇతివృత్తము : ఇతి వృత్తమును గ్రహించుటలో ఇతిహాస పురాణాది సంస్కృ గ్రంథములనుండి చిన్న కథను ఆధారముగా చేసుకొని తమ స్వీయ ప్రతిభా నైపుణ్యము వర్ణనా బాహుళ్యముతో స్వతంత్ర రీతిలో రమణీయ భావములతో రచించుట ఈ ప్రబంధయుగ ప్రక్రియ విశిష్టత.